**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేదీ : జులై 21, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఏ.గఫూర్ గార్లు ముఖ్యమంత్రిని కలిసి ఇచ్చిన మెమోరాండంను ప్రచురణార్థం పంపుతున్నాము.
**– జె. ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు మరియు అంగన్‌వాడీలకు పెరిగిన వేతనాలు, వి.ఆర్.ఏ. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించుటకై వినతి.**

రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది కనీస వేతనాల షెడ్యూళ్లలో ఉన్న కార్మికులకు అనేక సంవత్సరాలుగా వేతన సవరణ జరగడం లేదు. 65 షెడ్యూళ్లలో 54 షెడ్యూళ్లకు వేతన సవరణ కాలపరిమితి దాటిపోయింది. వేతన సవరణ జరగాలంటే ముందుగా "కనీస వేతనాల సలహామండలి" ఏర్పాటు మన రాష్ట్రంలో కనీస వేతనాల అడ్వయిజరీ బోర్డు గత 10సం॥లుగా ఏర్పడనందున కనీస వేతనాల సవరణ జరగడం లేదు. దీనివల్ల కార్మికులు ప్రతి నెలా 500 కోట్లు నష్టపోతున్నారని మా అంచనా. తమరు జోక్యం చేసుకుని అడ్వయిజరీ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

రాష్ట్రంలోని అంగన్‌వాడీ మహిళలకు ఏప్రిల్ 1వ తేది నుండి వేతనాలను పెంచుతామని మీరు ప్రకటించియున్నారు. ఆ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు కూడా జారీ చేయబడి ఉన్నాయి. కానీ ఇంతవరకు పెరిగిన వేతనాలు అంగన్‌వాడీలకు ఇవ్వలేదు. చాలా జిల్లాలలో గత మూడు, నాలుగు మాసాలుగా వేతనాలే ఇవ్వడం లేదు. తక్షణం మీరు ఆదేశించి పెరిగిన వేతనాన్ని బకాయితో సహా తక్షణం చెల్లించేలా ఆదేశించాలని కోరుతున్నాము.

రాష్ట్రంలోని గ్రామ సహాయకులు (వి.ఆర్.ఏ.), కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మరియు సోషల్ వెల్ఫేర్ మరియు బిసి వెల్ఫేర్ హాస్టళ్లలో పని చేస్తున్న వంటమనుషులకు, ఇతర కంటింజెంట్ ఉద్యోగులకు గత అనేక నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. వేతనాలే చాలా తక్కువ. అవి కూడా నెలవారీగా అందకపోతే ఈ చిరుద్యోగులు బతకడం కష్టం. ప్రభుత్వమే ఈ విధంగా వేతనాలు ఇవ్వకుండా పని చేయించడం అన్యాయం. తమరు తక్షణం జోక్యం చేసుకుని ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలు మరియు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో వేతనాలు బకాయిలతో నెలనెలా ఈ చిరుద్యోగులందరికీ వేతనాలు రెగ్యులర్‌గా చెల్లించేలా ఆదేశాలను జారీ చేయాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

(పెనుమల్ల మధు)
రాష్ట్ర కార్యదర్శి